దేశ ఆర్థిక వ్యవస్థలో కంపెనీ సెక్రటరీలది కీలక పాత్ర

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: దేశ ఆర్థిక వ్యవస్థలో కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. రెండు రోజులు పాటు జరిగే ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్ 24వ జాతీయ మహాసభలు స్థానిక నోవాటల్‌లో శుక్రవారం ప్రారంభమ య్యాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కంపెనీల లాభనష్టాలు, వివాదాల పరిష్కారాల విషయంలో కంపెనీ సెక్రటరీలు చాలా బాధ్యతగా వ్యవహరించవలసి వస్తుందని చెప్పారు. కార్పొరేట్ సెక్టరులైన, ప్రభుత్వ కంపెనీలైన స్థిరమైన ప్రగతిని సాధించే విషయంలో కంపెనీ సెక్రటరీల సూచనలు సలహాలు ఎంతో అవసరం అని మంత్రి అమర్నాథ్ అన్నారు. సాధారణంగా కంపెనీల్లో సీఈవో, లేదా ఎండి మాత్రమే మనకు కనిపిస్తుంటారని, కానీ తెర వెనుక ఉండే కంపెనీ సెక్రటరీలు కంపెనీల కార్యకలాపాలు సజావుగా ముందుకు సాగే విధంగా చూస్తారన్న విషయం చాలామందికి తెలియదని అమర్నాథ్ చెప్పారు. దేశంలో విశాఖ నగరం 9వ సంపదవంతమైన రాష్ట్రంగా నిలిచిందని అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలోని సుదీర్ఘమైన సముద్రతీర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి దేశంలోనే అత్యున్నత పోర్ట్ లెట్ ఇండస్ట్రీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవబోతుందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా విశాఖ నగరంలో ఐసిఎస్ఐ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కంపెనీ సెక్రటరీస్ ప్రతినిధులు మంత్రి అమర్నాథ్‌ను కోరిన మీదట అందుకు ఆయన అంగీకరించారు. ఈ సందర్భంగా ఐసిఎస్ఐ ప్రతినిధులు మంత్రి అమర్నాథ్ ను ఘనంగా సత్కరించారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర – దుంబ్రిగూడ: మండలంలోని కొర్రాయి పంచా యతీ మారు మూల తోటవలస గ్రామంలో సుమారుగా 15 కుటుంబాల రైతులకు 25 ఎకరాల సంబంధించిన ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు ఇంత వరకు మంజూరు చేయలేదని, వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం పాడేరులోని జరిగిన స్పందన కార్య క్రమంలో ఐటీడీఏ పివోకు టీడీపీ డివిజన్ నాయకులు పాండురంగ స్వామి ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మారుమూల తోటవలస గ్రామంలో 15 మంది గిరిజన రైతులు సుమారుగా 25ఎకరాలు ఎన్నో యేళ్ళుగా కాఫీ, మిరియాలు సాగు చేస్తూ రైతు కుటుంబాలు బ్రతుకు జీవనం సాగిస్తున్నారని కానీ ఇప్పటికి పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న కనీసం స్పందించటం లేదని వినతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు త్రినాథ్, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కిల్లో నర్సు, టీడీపీ నాయకులు గణేశ్వరరావు, కేశవ, లోస్మా పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా జనసేన

విశాలాంధ్ర – కే కోటపాడు: ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రాయపు రెడ్డి కృష్ణ, మండల జనసేన పార్టీ నాయకులు ఉగ్గిన త్రినాథ్ అన్నారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో ఇటీవల భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు భవనం నుంచి కిందపడి గాయాలైన తాపీ మేస్త్రి తుంపాల శంకర్‌కు నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు సమకూర్చిన 22,600 రూపాయలను శంకర్ ఇంటి వద్ద ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుటకు జనసేన పార్టీ నాయకులు ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మండలం జనసేన నాయకులు జీవి మూర్తి, నాయకులు గుమ్మడి సంతోష్, మజ్జి కృష్ణ, బాలి పోయిన సంతోష్, రాజి నారాయణమూర్తి, కుంచ మణికంత, మారపరెడ్డి శివ, కుంచ అంజిబాబు, నాగులపల్లి మహేష్, రాజి చిన్న నాయుడు, చుక్క నారాయణమూర్తి పాల్గొన్నారు.

20న ఛలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – నర్సీ పట్నం: భవన నిర్మాణ కార్మికులు సమ స్యలు పరిష్కరించాలని ఈ నెల 20న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎల్.వి.రమణ పిలు పునిచ్చారు. నర్సీపట్నంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలో విజయవాడ కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ దీర్ఘకాలికంగా నెలకొన్న భవన కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఏళ్ల తరబడి తమ సమ స్యలు విన్నవించుకుంటున్నా ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం బాధాకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎం.రమణ, వై.గణేష్, నర్సి ంగరావు, రామకృష్ణ, శివ, రాజేష్, రాజు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర – సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నారు. ఆలయ ఏఈఓ, సూపరింటెండెంట్‌లు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. కప్పస్థంభం అలింగనం చేసుకుని తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం పలికారు. ఏఈఓ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శించుకున్న వారిలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామ రెడ్డి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి తార వితష్టా గంజు, మాజీ ఎంపీ చంద్రదేవ్ ఉన్నారు.

ఏఐవైఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – విశాఖ: ఏఐవైఎఫ్ విశాఖ జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని తూర్పు నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద గురువారం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ వై.రాంబాబు, కో కన్వీనర్ యు.నాగరాజు, మధు మాట్లడుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ నడుం బిగించిందని తెలియజేస్తూ రాష్ట్రంలో అత్యంత కీలకమైన విశాఖ నగరాన్ని ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మార్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ విశాఖ జిల్లా కేంద్రంగా సమరశీల ఉద్యమాలకు సమాయత్తం కావడం కోసం జూన్ 18న ఏఐవైఎఫ్ జిల్లా 11వ మహాసభలు అల్లిపురం, నీలం రాజశేఖరెడ్డి భవన్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విశాఖ యువత జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు నియోజకవర్గం అధ్యక్షుడు కెల్ల రమణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని హెచ్ బి కాలనీ, సీతమ్మధార, కె ఆర్ ఎం కాలనీ, ఇసుకతోట, సింహాద్రిపురం కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించటంలో జివిఎంసి అధికారుల విఫలమయ్యారని విమర్శించారు. అనంతరం మహాసభల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు, కార్తిక్, సురేష్ పాల్గొన్నారు.

ఏపీ టూరిజం ఉద్యోగి మృతి

విశాలాంధ్ర – అరకులోయ: అరకులోయ ఏపీ టూరిజం హౌస్ కీపర్‌గా కొర్ర అప్పలనాయుడు (52) అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు చికిత్స నిమిత్తం అరకులోయ ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పలనాయుడు మృతి పట్ల మంచి సుపరిచితుడు అందరితో స్నేహభావం కలిగి మంచి మనసు గల ఉద్యోగిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని టూరిజం ఉద్యోగ నాయకులు కన్నీరు మున్నీరు అయ్యారు. అప్పలనాయుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, వైసీపీ సీనియర్ నాయకులు సమర్ధి రఘునాథ్, సమర్ధి గులాబి పార్థివ దేహం వద్ద చేరుకొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి చెందిన ఏపీ టూరిజం ఉద్యోగి అప్పలనాయుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పాఠశాలల్లో జగనన్న కిట్లు పంపిణీ

విశాలాంధ్ర – భీమిలి: తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగనన్న కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని జగనన్న విద్యా కానుక కిట్లు అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు, ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా పని చేస్తుందన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, సమకూర్చడం అభినందనీయమన్నారు. తాటితూరు గ్రామ సర్పంచ్ సిరిగుడి సంతోషి మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ కొయ్య రమేష్, పాఠశాల చైర్మన్ సరగడ రవి, పాఠశాల ఉపాధ్యాయులు టిఎస్.వి. ప్రసాదరావు, కే.మురళీధర్, తారకేశ్వరరావు, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, శేఖర్, ప్రభావతి, సునీత, కామేశ్వరి, గ్రామ పెద్దలు కొయ్య శ్రీనివాసరావు, గురు నాయుడు, మేడ నాని, కొసాన పోలిరెడ్డి, బోని కనక, ఉండబట్ల చిన్నారావు, కొయ్య రమేష్, బోయ అప్పల రామ్, సచివాలయం కార్యదర్శి శంకర్ జగన్నాథం, మేడ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి: మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు, జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీపీ బోదెపు గోవింద్ విద్యార్థులకు విద్యా కానుకలు ద్వారా వచ్చే వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, బ్యాగు, బూట్లు ఇతర వస్తువులను నాణ్యతగా వాడుకొని బాగా చదువుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భజంత్రీల లక్ష్మి, సీనియర్ వైసీపీ నాయకులు సేనాపతి రాము, ఎంపీటీసీ నగిరెడ్డి దేముడమ్మ, కరణం రవి, స్కూల్ చైర్మన్ రమణ, ప్రసాద్, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేకు వీఆర్వో, సర్వేయర్‌ల నియామకం

విశాలాంధ్ర – పద్మనాభం: పద్మనాభం మండలం స్థానిక తహశీల్దారు తోట శ్రీవల్లి ఇచ్చిన సమాచారం మేరకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని గంధవరం, కొవ్వాడ, మద్ది, పాండ్రంగి, నరసాపురం గ్రామాల్లో ప్రభుత్వం రీసర్వే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ భూముల హద్దులు నిర్ణయించడం తదితరాలకు పని చేయాల్సి ఉన్నందున వీఆర్వో, సర్వేయర్ల నియమించారు. గ్రామ సరిహద్దులు నిర్ణయించడం, గ్రామ కంఠమును గుర్తించడం, గ్రామాల్లో మొత్తం భూములు, ఖాతాలు గుర్తించడం మొదలైన సర్వే మండలంలోని గ్రామ రెవెన్యూ గ్రామ రెవెన్యూ అధికారులు పనిచేయాల్సి ఉన్నందున గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే విధంగా గ్రామసభ నిర్వహించి పనులు చేయు నిమిత్తం గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు నదురు గ్రామాల్లో రీ సర్వే పూర్తయినంతవరకు అమలులో ఉంటాయి. గంధవరం గ్రామానికి విఆర్ఓ నక్కల కనకారావు, సర్వేయర్ ఏ.లావణ్య, కొవ్వాడ గ్రామానికి కే కనకమహాలక్ష్మి, కోరాడ కోటేశ్వరరావు, మద్ది గ్రామానికి పి.శ్రీనివాసరావు, సంతోష్, పాండ్రంగి గ్రామానికి ఎస్ జగదీష్, రవి, నరసాపురం గ్రామానికి ఎస్.యశ్వంత్ యాదవ్, ధరణి, బాందేవపురం గ్రామానికి ఓ ఘటీలు, జగదీష్‌లను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

అనకాపల్లి – అచ్యుతాపురం రోడ్డుకు

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

- రహదారిపై సీపీఐ ధర్నా
- గంటసేపు స్తంభించిన ట్రాఫిక్
- ధర్నాకు అనుమతి లేదన్న మునగపాక ఎస్ఐ
- ప్రజా ప్రయోజనాల కోసం చేసే ధర్నాకు అనుమతి అవసరం లేదన్న సీపీఐ
- నాయకులు, ఎస్సైకి మధ్య వాగ్వివాదం

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: అనకాపల్లి – అచ్యుతాపురం రోడ్డును తక్షణమే మరమ్మతులు చెయ్యాలని, ఈ రోడ్డులో భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జేఎంజె స్కూల్ సమీపంలో రోడ్డుపై ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి, అధికారుల వైఖరికి నిరసనగా నినాదాలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు అంటూ ధర్నాకు దిగారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాతో ఇటు అనకాపల్లి నుంచి వచ్చే వాహనాలు, అటు అచ్యుతాపురం నుంచి ఇచ్చే వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. దీంతో సుమారు గంటసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న మునగపాక ఎస్సై అక్కడికి చేరుకుని ధర్నాకు అనుమతి లేదంటూ సీపీఐ నాయకులతో వాగ్వాదాన్ని దిగారు. తక్షణమే ధర్నాను విరమించాలన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజా ప్రయోజనాల కోసం చేసే పోరాటానికి, ధర్నాకు అనుమతి అవసరం లేదని దొరబాబు ఎస్ఐకి బదులిచ్చారు. దీంతో ఇరువురి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ధర్నాను తాత్కాలికంగా విరమించారు. ఇదిలా ఉండగా ధర్నా విరమించిన అనంతరం సీపీఐ నాయకులను పోలీస్ వాహనం ఎక్కమని, పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్తానని ఎస్సై వాళ్లను అడ్డుకోగా, ధర్నా చేస్తాం అరెస్టు చేసి తీసుకు వెళ్ళండి అంటూ భీష్మించుకుని రోడ్డుపై నిలుచున్నారు. దీంతో చేసేదేమీ లేక ఎస్ఐ అక్కడి నుంచి వెనుతిరిగారు. దొరబాబు మాట్లాడుతూ అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డు పూర్తిస్థాయిలో గుతుకులతో పాడైపోయిందని, ఈ రహదారిలో భారీ వాహనాలకు అనుమతి లేదని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులు పోలీస్ శాఖకు, రవాణా శాఖ అధికారులకు లేఖలు రాసినా వాటిపై స్పందించడం లేదన్నారు. తక్షణమే రోడ్డు మనమ్మతులు చేపట్టాలని, భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని దొరబాబు హెచ్చరించారు. ధర్నాలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎస్ సన్యాసిరావు, నాయకులు జి.దేవుడు బాబు, వియ్యపురాజు, కోరుబిల్లి శంకర్రావు, నరాల శెట్టి సత్యనారాయణ, వీరాచారి, సత్తిబాబు, సతీష్, కౌశిక్, పప్పల ఈశ్వరరావు, ఆడారి రామారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వాహనాలలో సాఫ్ట్‌వేర్‌పై గీతం వర్క్‌షాప్

విశాలాంధ్ర – మధురవాడ: విద్యుత్ వాహనాలలో అన్సిస్ సాఫ్ట్‌వేర్ ఉపయోగం, ఎలక్ట్రికల్ మెషిన్ మోడలింగ్‌పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వర్క్‌షాఫ్‌ను నిర్వహించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సిహెచ్.విజయశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో విద్యుత్తు వాహనాల వినియోగం క్రమేపి పెరుగుతోందని తెలిపారు. ఈఈసిఈ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె.బి.సెవెన్‌లైన్ తమ విభాగంలో జరుగుతున్న పరిశోధన ప్రాజెక్టులను వివరించారు. అన్సిస్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ ఇంజనీర్ అజయ్‌శేఖర్ రెడ్డి రిసోర్సు పర్సన్‌గా వ్యవహరించారు. వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.శ్రీచందన్, కె.మనోహర్, జి.ప్రసాద్‌లతో పాటు కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనధికార విద్యుత్ కోతలను ఆపాలి

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం: వడ్లపూడి నిర్వాసిత కాలనీలో ప్రతిరోజు రాత్రి 9 గంటల నుండి ఒంటిగంట వరకు అనధికార విద్యుత్ కోతలను ఆపాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయూ) వడ్లపూడి ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే జగ్గారావు, సంతోష్ కుమార్ రాజులు విద్యా శాఖను డిమాండ్ చేశారు. వేలకు వేల రూపాయలు విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్నారని, నాణ్యమైన విద్యుత్తును అందించకుండా కొనుగోలుదారులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. రాత్రి వేళ విద్యుత్ లేక చాలా ఇబ్బందులకు ఇబ్బందికి గురవుతున్నారని సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మెరుగుపరిచి నాణ్యమైనటువంటి విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు.

60,597 పాఠ్య పుస్తకాలు సరఫరా

విశాలాంధ్ర – పాయకరావుపేట: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6916మంది విద్యార్థులకు 60,597 పాఠ్య పుస్తకాలు సరఫరా చేసినట్లు ఎంఈఓ కెవిన్ గాంధీ తెలిపారు. మండలంలోని 40 ప్రాథమిక పాఠశాలు, 5 ప్రాథమికోన్నత పాఠశాలలు, 12 ఉన్నత పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 6916 మంది ఉన్నారని తెలిపారు. వీరి కోసం 88,590 పాఠ్య పుస్తకాలు అవసరమని ఇండెంటు పెట్టామని తెలిపారు. ఇందులో 5 పర్యాయాలు కలిపి 60,597 పాఠ్య పుస్తకాలు రాగా ఆయా పాఠశాలలకు అందజేశామని తెలిపారు. ఇంకా 26వేల పాఠ్య పుస్తకాలు సరఫరా జరగాల్సి ఉందని ఎంఈఓ కెవిన్ గాంధీ తెలిపారు.

హెచ్చరిక బోర్డు సరే..!

నకిలీ పట్టాలపై చర్యలేవి?

విశాలాంధ్ర – పరవాడ: పరవాడ మండలం పెదముసిడివాడ రెవెన్యూ పరిధి గండివాని పాలెంలో జరుగుతున్న అక్రమాలపై పలు పిర్యా దులు, వివిధ పత్రికల్లో వచ్చిన వార్తల నేపధ్యంలో రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు స్పంధించారు. ఈ మేరకు సర్వేనెంబర్ 122 ఆక్రమిత స్థలంలో ఈనెల 13న హెచ్చరిక బోర్డు పెట్టారు. దీంతో ప్రస్తుతానికి అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేసినట్టయింది. కానీ ఇక్కడ మిగతా అక్రమాలపై మాత్రం చర్యలు కనిపించలేదు. ఇటీవల నకిలీ పట్టాల ముసుగులో అక్రమ నిర్మాణాలు జరిగాయి. వాటిపై కూడా అనేక పిర్యాదులు ఉన్నాయి. ఈ అక్రమాలపై పలు పత్రికలూ కథనాలను ప్రచురించాయి. అయినా అధికారులు మందుకు రాలేదు. పైగా అధికార పార్టీ నేతలు అక్రమా ర్కులకు కొమ్ము కాస్తుండటంతోనే అధికారులు జంకుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అప్పటి తహశీల్దారు జారీ చేసిన 1999నాటి ఇళ్ల పట్టాలను ప్రస్తుతం దిద్దుబాటు చేసి ఏకంగా అక్రమ నిర్మాణాలు జరుపుతున్నప్పటికీ అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. దీనిపై ప్రజా సంఘాలు మండిపడు తున్నాయి. హెచ్చరిక బోర్డు ఏర్పాటు సరే కానీ.. నకిలీ పట్టాల సంగతేమిటని పలువురు ప్రశ్ని స్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పంధించి నకిలీపట్టాలపై విచారణ జరిపించి అక్రమార్కులపై చర్యలు చేపట్టాని కోరుతున్నారు.

జగనన్న కిట్లు రవాణాతో ఉపాధ్యాయులపై భారం

విశాలాంధ్ర – అనంతగిరి: ఈ ఏడాది విద్యా సంవత్సరంలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న కిట్లు పాఠ్య పుస్తకాలు పంపిణీలో ఉపాధ్యాయులకు పని భారం పడింది. ప్రతి పాఠశాలలో జగనన్న కిట్లుతోపాటు పాఠ్య పుస్తకాలు పాఠశాలకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఉన్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి ఉపాధ్యాయులపైనే భారం వేస్తున్నారు. మండలంలోని 24 పంచాయతీల పరిధిలో 175 ప్రాథమిక పాఠశాలలు, అలాగే 12 ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ, గురుకులం జూనియర్ ఉన్నాయి. అయితే పాఠశాలలు పునఃరప్రభం నుండి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల కేంద్రంకు వెళ్లి స్థానిక బాలికల పాఠశాల 1 నుండి జగనన్న కిట్లు, చిలుకలగెడ్డ స్కూల్ కాంప్లెక్స్ నుండి పాఠ్య పుస్తకాలు స్కూల్ కాంప్లెక్స్ వారిగా మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు తమ తమ పాఠశాలలకు తరలించే పనిలో మారుమూల పాఠశాలల ఉపాధ్యాయులు పడ్డారు. కిట్లు పాఠ్య పుస్తకాలు పంపిణీలో కూడా పూర్తిస్థాయిలో ఒకేసారి మండల విద్యాశాఖ అధికారులు అందించ వలసి ఉన్నప్పటికీ ఒకరోజు పాఠ్యపుస్తకాలు, మరొక రోజు బూట్లకు, ఇంకోరోజు ఒకటి సరపర చేస్తుండడంతో ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. వస్తువులు మండల కేంద్రంలో అందుబాటులో ఉంచి సప్లై చేయడం లేదని ఒక వస్తువు అనంతగిరి, మరో వస్తువు బొర్రా, మరొకటి చిలగలగెడ్డ వద్ద తీసుకోవాలని రోజులువారిగా తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. పాఠశాలలకు గ్రాంటు కూడ గత రెండు సంవత్సరాల నుండి మంజూరు చేయడం లేదని తమ చేతి డబ్బులతోనే పాఠశాల పరిశుభ్రత పనులు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. అధికారులు దీనిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

అసైన్డ్ భూముల వివరాలు జూలైలోగా పూర్తి చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: జిల్లాలో అసైన్డ్ భూముల పంపిణీకి సంబంధించిన వివరాలు జూలై నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని తహశీల్దార్లు, అటవీ అధికారులు, సర్వేయర్లు, వీఆర్వోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల వివరాలు ఆన్లైన్ చేయటం, తప్పులను సరిదిద్దటం, ఎవరి పేరున పట్టా అవసరం లాంటి వివరాలు గ్రామ సభల ద్వారా సేకరించి, గ్రామాలలో విచారణ జరిపి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇటీవల జిల్లా ఇంచార్జ్ మంత్రి 2,550 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ పంపిణీకి ఆదేశించిన నేపధ్యంలో 45 రోజులలో వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సరిగా విధులు నిర్వహించని వారిని తొలగించే అధికారం ఉందన్న విషయాని గుర్తించి సక్రమంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సరిగా స్పందించని తహసిల్దార్లకు కూడా నోటీసులు జారీ చేస్తామని, మూడు నోటీసులు అందుకున్నాక వారు క్రమశిక్షణా చర్యలకు భాధ్యులవుతారని స్పష్టం చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలక్టర్ జే.శివ శ్రీనివాసు, సర్వే భూ రికార్డుల ఎ డి మోహన రావు, మండలాల నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, సూరజ్ గనోరే, సబ్ కలక్టర్ శుభం బన్సాల్, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షల పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర – గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91వ వార్డు 480 సచివాలయం పరిధిలో గల పాత గోపాలపట్నం, నేతాజీ వీధి, అంగటి వీధులలో సుమారు 20 లక్షల జీవీఎంసీ నిధులతో రోడ్లు, డ్రైనేజీలకు విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త (ఏపి.ఎం.ఎస్.ఎం.ఇ.డి.సి) చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, డి.ఇ. విజయ్ కుమార్, ఇ.ఇ. సంతోషి కుమారి, ఏ.ఇ. వెంకటలక్ష్మి, 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, కంపర సత్తిబాబు, పి.శంకర్రావు, పిఎన్ రాజు, ఓ.అప్పలరాజు, బల్లంకి వెంకట్రావు, పసుపురెడ్డి రమణ, మూర్తి, ముమ్మన సత్యనారాయణ, కనకరాజు, పాము వేణు, రాము, సాలాపు మంగరాజు, బొడ్డేపల్లి తోటరావు, కోరాడ శ్రీను, శివ, ఆళ్ళ కృష్ణవేణి, జున్ను, శంకరమ్మ, జ్యోతి, నాగేంద్రమణి, విజయలక్ష్మి, బైపిల్లి భారతి, ఉప్పల లక్ష్మి, ఉష, హెచ్ఆర్పీ లావణ్య, నరసయ్యమ్మ, వూటపల్లి గోవిందు, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, జీవీ రమణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

అధికారులు నిర్లక్ష్యమా...

పాలకులు వైఫల్యమా....!

విశాలాంధ్ర – ఆనందపురం: మండలంలో బంటుపల్లి వారి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కాలనీ నుండి చందక వారి కల్లాల వరకు సుమారుగా 300 మీటర్ల తారు రోడ్డు పూర్తిగా శిథిలం అయిపోయి పూర్తి అధ్వాన స్థితిలో ఉంది. ప్రయాణం చేయాలంటే వాహనదారులు రోజు నరకయాతన పడుతున్నారు. పత్రికల్లో అనేక సార్లు ఈ రోడ్డు గురించి కథనాలు ప్రచురించినా కూడా అటు అధికారులు గానీ ఇటు నాయకుల్లో గాని ఎటువంటి చలనం లేదు. వీరి తీరు పట్ల స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా రోడ్డు బాగు చేయండి అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా నిమ్మకు నీరెత్తినట్లు వారు వ్యవహరిస్తున్నారని వాదనైతే బలంగా ఉంది. జంక్షన్‌లో ఉండే మహాత్మా గాంధీ పువ్వుల మార్కెట్‌కి వెళ్లి రావాలంటే ముఖ్యంగా రైతులకు ఈరోడ్డే ఆధారం. రైతులు ఎక్కువగా ఉండే ఈ గ్రామాల్లో వ్యవసాయంపైనే వీరు ఆధారపడి జీవనం సాగిస్తారు. వారు పండించిన పంటను ఈ రోడ్డు మార్గంగా ద్వారా వేములవలస మార్కెట్‌కు తరలిస్తారు. అటువంటి ఈ రోడ్డు గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అనేకసార్లు ఈ రోడ్డులో ప్రమాదాలు జరిగిన కూడా మార్పు లేదు. వాహనాలు ఈ రోడ్డుపై నిత్యం తిరగడం వల్ల తారు రోడ్డుగా ఉన్న రోడ్డు పూర్తి మట్టి రోడ్డుగా మారిపోయి, రాళ్ళ రప్పలతో వాహనదారులు నిత్యం ప్రమాదాల గురవుతున్నారు. ఈ రోడ్డుపై దృష్టి సారించి ఈ రోడ్డును బాగు చేయాలని బంటుపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION VISAKHAPATNAM

PUBLIC NOTICE

E-File No.343414, Dt: 01-06-2023

The Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam has prepared road development plan showing the proposed road development of 18 mts wide road connecting from SattivaniPalem (Sy.No.337 of Narava Village to Duvvada Railway Station (Sy.No.120 of Jaggaraju Peta Village) of Sy.No.78, 79, 87, 88, 90, 91, 95, 96 of Jaggaraju Peta Village, Gajuwaka (M), Sy.No.337, 345, 346, 347, 353 of Narava Village, Pendurthi Mandal. Hence, the general public are hereby informed to submit their objections / suggestions if any. In this regard, within 15 days from the date of publication of this notification GVMC pertaining to the above approval of 18 mts wide road connecting from SattivaniPalem (Sy.No.337 of Narava Village to Duvvada Railway Station (Sy.No.120 of Jaggaraju Peta Village) of Sy.No.78, 79, 87, 88, 90, 91, 95, 96 of Jaggaraju Peta, Village, Gajuwaka (M), Sy.No.337, 345, 346, 347, 353 of Narava Village, Pendurthi Mandal. Failing which it will be considered that there are no objections / suggestions etc., and the above approval of Road Development Plan (RDP) will be processed as per rules.

Sd/- Commissioner, GVMC, Visakhapatnam

నిర్మాణ రంగానికి ప్రభుత్వం చేయూత: మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర - విశాఖ: రాష్ట్రంలో నిర్మాణ రంగానికి ప్రభుత్వం చేయూత అందించడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తెలిపారు. గాదిరాజు ప్యాలెస్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం సెంటర్ ఏర్పాటుచేసిన కాంటక్ ఎక్స్ పో - 2023ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ తరువాత ఇప్పుడిప్పుడే నిర్మాణ రంగం పుంజుకుంటోందని అన్నారు. అందుకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. దేశంలోని 8 వ అతి పెద్ద నగరంగా, జనాభా పరంగా పదవ నగరంగా, 9వ సంపన్న నగరంగా విశాఖ నగరం ఖ్యాతిని అర్జించిందని చెప్పారు. విశాఖను మెట్రోపాలిటన్ సిటీగా తీర్చిదిద్దాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దేశంలో ప్రముఖ నగరాలు అభివృద్ధిలో బిల్డర్స్ అసోసియేషన్ పాత్ర కీలకమని, విశాఖ అభివృద్ధికి కూడా బిల్డర్స్ అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలోనే విశాఖ నగరం రాష్ట్రానికి భవిష్యత్తుగా మారుతుందని చెప్పారు. నిర్మాణ రంగంలో రానున్న రెండు సంవత్సరాలలో 1.2 ట్రిలియన్ డాలర్లు వెచ్చించనున్నారని చెప్పారు. ఇందులో 250 సెక్టర్లు ముడిపడి ఉన్నాయని తెలిపారు. నిర్మాణ రంగంలో సాంకేతికత ట్రాన్స్ ఫార్మింగ్ అవుతోందని, 2వేల కోట్ల పెట్టుబడితో నిర్మాణం చేపడుతున్న ఒక సంస్థ కేవలం 600 మంది కార్మికులను మాత్రమే వినియోగించుకుంటోందంటే సాంకేతిక పరిజ్ఞానం ఏ మేరకు పెరిగిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఆయా పరిశ్రమలకు అవసరమైన స్కిల్డ్ లేబర్ ను అందుబాటులోకి తెచ్చేందుకు 192 స్కిల్ హబ్ లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులను వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అమర్ నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎఐ చైర్మన్ కే వెంకటేశ్వర్లు, బి ఏ ఐ ఏపీ చైర్మన్ బి. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎక్స్ పోలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా క్యాపిటల్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిర్మాణ రంగం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఎక్స్ పో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ విజయ్ కుమార్ ,డాక్టర్ కె కుమార్ రాజా, అందె కాశీ విశ్వేశ్వరరావు, జీవీ రవిరాజు, పలువురు సీనియర్ బిల్డర్లు పాల్గొన్నారు.

పోలవరం మహా పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చింతూరు: పోలవరం మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు ఒక ప్రకటనలో కోరారు. నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని, వరదల భారీ నుండి ప్రజల్ని కాపాడాలని, గ్రామం చుట్టూ నీరు నిల్వ ఉండే గ్రామాలను కూడా పోలవరం ముంపు జాబితాలో చేర్చాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎర్రం శెట్టి శ్రీనివాస్, పల్లప్ వెంకట్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాల్లో పాదయాత్ర జయప్రదం కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించడం జరిగింది. మధుగూరు గ్రామంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, వల్లపు వెంకట్ మాట్లాడుతూ గత సంవత్సరం జూన్ లో వచ్చిన వరదలకు మధుగోరు సూరనుగొంది గ్రామాల చుట్టూ కూడా వరద నీరు చేరడం జరిగిందని, శబరి సీలేరు నదులలో నీటి ప్రవాహం లేకపోవడంతో వరద ప్రభావం మధుగూరు సూరన్న గొంది గ్రామానికి తగ్గిందని లేనియెడల ఈ రెండు గ్రామాలు కూడా మొంపుకు గురై అవకాశం ఉందని అన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం మీద శ్రద్ధ తగ్గించి నిర్వాసితులకు పునరావాసం పరిహారం ఇచ్చేందుకు కృషి చేయాలని డిమాండ్ తో జరుగుతున్న ఈ పాదయాత్రను అందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సుబ్బారావు రాజులు మనోజు, సీతారామయ్య, శేషు, నారాయణ సుందరయ్య, భీము లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వరద సహాయ కార్యక్రమాలు ముందస్తుగా చేపట్టాలి

విశాలాంధ్ర - చింతూరు: పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా ముంపు మండలాల్లో వరద సమస్య ఇదివరకటికన్నా తీవ్రంగా ఉన్నందున 2022 వరదలను హెచ్చరికగా భావించి, ఈ సంవత్సరం గోదావరి వరద సహాయక కార్యక్రమాలను ముందస్తుగానే తీసుకోవాలని, వరదల సమయంలో అటవీ ప్రాంతంలో పునరావాసం సమయంలో ఫారెస్ట్ అధికారులతో తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలియజేస్తూ.. ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు కుంజ అనిల్ నేతృత్వంలో ఆదివాసి జె ఏ సీ జిల్లా కన్వీనర్ రామారావు దొర ఆధ్వర్యంలో పాడేరులో జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. అలానే పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల కోసం ఎటపాక మండలంలో కట్టించిన పునరావాస కాలనీలు కూడా 2022 నాటి వరదలకు మునిగిపోయాయని, కాబట్టి పోలవరం బ్యాక్ వాటర్కి అనుగుణంగా ముంపు తీవ్రతపై సమగ్ర సర్వే చేసి ముంపునకు గురికాని ప్రాంతమైన ఎటపాక మండల లక్ష్మిదేవీపేట గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో తిరిగి పునరావాస కాలనీలు నిర్మించి ముంపు బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. అలానే ఎటపాక మండలంలో 8 నెలలుగా పోలవరం బాధితులకు న్యాయం చేయాలని భూ పోరాటం చేస్తున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులపై పెట్టిన బైండోవర్ కేసులను ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త మడివి నెహ్రూ, పాయం రాజేష్, జరిగింది, జె ఏ సి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కిల్లు గంగన పడాల్, జే ఏ సి రాష్ట్ర కార్యదర్శి సోనాయి గంగరాజు, జి ఎస్ యు నాయకులు కిషోర్, మాధవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: కాకినాడ జిల్లా రౌతులపూడి మండలానికి చెందిన మండల అధ్యక్షురాలు ఎస్టి సామాజిక వర్గానికి చెందిన విజయలక్ష్మిపై చేసిన దాడిని అల్లూరి జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు కుంజం మురళి తీవ్రంగా ఖండించారు. ఒక మండలానికి ప్రథమ పౌరురాలు, అందులోను ఒక మహిళపై ఈ విధంగా దాడి చేయడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. మండలానికి ఎంపీపీగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చైర్మన్‌కు ప్రోటోకాల్ పాటించకుండా హాస్పటల్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోగా ప్రశ్నించిన ఎంపీపీ విజయలక్ష్మిపై దాడి కి పాల్పడటం సరికాదని అన్నారు. ఎంపిపి విజయలక్ష్మి పై దాడి చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎంపీపీ కుంజం మురళి డిమాండ్ చేశారు.

జగనన్న కానుక కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - చింతూరు: చింతూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం లక్ష్మణ్ జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల యూత్ నాయకులు వైస్ ఎంపీపీ చిన్ని మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత పాఠశాలల రూపురేఖలను నాడు నేడు కార్యక్రమం ద్వారా మార్చడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పుస్తకాలు మూడు జతల బట్టలు బూట్లు ఇచ్చి అమ్మ వోడి ద్వారా విద్యార్థుల తల్లి పేరుతో ఎకౌంట్లో 15,000 రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని చిన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ చైర్మన్ జిక్రియ, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా జాబితా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఓటరు జాబితా రూపకల్పన, చేరికలు , తొలగింపు, ఎన్నికల జాబితా స్వచ్ఛీకరణ, యువ ఓటర్ల నమోదు , జెండర్ రేషియో , ఈపి రేషియో, ట్రాన్సజెండర్స్ , నిరాశ్రయ ప్రజలను ఓటర్లుగా నమోదు , ఎన్నికల ఫిర్యాదులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లెయిమ్స్ , అభ్యంతరాలు ఉంటె వెబ్సైటు లో ప్రదర్శన చేయాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలు ఉంటె తీసుకోవాలన్నారు. ఓటర్ల పూర్తి జాబితా పబ్లికేషన్ చేసేముందు సంబంధిత బీఎల్వోలు వ్యక్తిగతంగా పరిశీలించి పోలింగ్ స్టేషన్ లో ప్రదర్శించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా రూపకల్పన, చేరికలు , తొలగింపు, ఎన్నికల జాబితా స్వచ్ఛీకరణ, యువ ఓటర్ల నమోదు , జెండర్ రేషియో , ఈపి రేషియో, ట్రాన్సజెండర్స్ , నిరాశ్రయ ప్రజలను ఓటర్లుగా నమోదు , ఎన్నికల ఫిర్యాదులు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సీఈవోకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున, జీవీఎంసి కమీషనర్ సాయి కాం త్ వర్మ, డిఆర్వో శ్రీనివాసమూర్తి , ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్ , భాస్కర్ రెడ్డి , తహశీల్దార్లు, ఎలక్షన్ సెల్ సిబ్బంది , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రభుత్వం రాయితీ పై అందించే విత్తనాలను గిరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని బలపం సర్పంచ్ కొర్రా రమేష్ నాయుడు అన్నారు. బలపం పంచాయతీ లో 90% విత్తనాలు పంపిణీ కార్య క్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ గబులంగి అప్పారావు తో కలసి 90% రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను గిరి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు బాబురావు, సచివాలయ కార్యదర్శి చిన్నం నాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సౌందర్య, ఆ పంచాయతీకి చెందిన గిరి రైతులు పాల్గొన్నారు.

19న సకల కార్మికుల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - పెందుర్తి: ఈ నెల 19న జరిగే సకల కార్మికుల నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేపగుంట వాటర్ సప్లై జివిఎంసీ వర్కర్స్ కు సమ్మెకు సంభందించిన కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్తీ చేస్తున్న పోస్టులను కార్మిక కుటుంబ సభ్యులకు ఇవ్వాలని జే సి ఎల్ ఆదేశాల ప్రకారం రూ. 18, 500 వేతనం చెల్లించాలని చెత్త తరలించే డ్రైవర్లు మలేరియా వెటర్నరీ కార్మికులకు హెల్త్ అలవెన్స్ చెల్లించాలని, సబ్బులు నూనెలు చెప్పులు మాస్కులు బ్లౌజులు టవల్స్ సరిపడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 333 జీవో ఏరియర్స్ ఇన్ కమ్ టాక్స్, విలీన కార్మికుల 13 నెలల పిఎఫ్ఐ ఈఎస్ఐ సొమ్ము చెల్లించాలని వీటితో పాటు పలు డిమాండ్లను ఆయన వెల్లడి చేసారు.

వడదెబ్బకు గిరిజన రైతు మృతి

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండలం అనంతగిరి పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బద్నాని చంద్రన్న (60) గురువారం ఉదయం వడదెబ్బకు గురై మృతి చెందాడు. పంట పొలాలకు వెళ్లి మధ్యాహ్నం తిరిగి వచ్చి ఇంట్లో మొహం తిరిగి పడిపోయాడని చూస్తే మృతి చెంది ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

రైతులకు ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర - జికేవీధి: జికేవీధి రైతు భరోసా కేంద్రంలో ఎంపిపి బోయిన కుమారి ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు రైతులు పంటలను పండిస్తే మంచి దిగుబడులు వస్తాయన్నారు. మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు మాట్లాడుతూ పసుపు అమ్ముకునే రైతులు ఈ క్రాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పెంటకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేశారు. ఈసందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి జగనన్న విద్యా కానుక కిట్లు అందే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగ మణి, ఉప సర్పంచ్ చిక్కాల సూర్యనారాయణ, హెచ్ ఎం జయప్రద, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు గేదెల చిన్న అప్పలరాజు, అమలకంటి క్రాంతి స్వరూప, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, కృష్ణంరాజు, వార్డు సభ్యులు మన్నియ్య, ప్రభ పాల్గొన్నారు.

నర్సీపట్నంలో ఎలక్ట్రానిక్ ఆటోలు ప్రారంభం

విశాలాంధ్ర - నర్సీపట్నం: స్వచ్ఛ సంకల్పంతో మున్సిపాలిటీలో పారిశుధ్యం పనులు ఆశాజనకంగా సాగుతున్నాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం పేర్కొన్నారు. క్లాప్ కార్యక్రమంలో భాగంగా చెత్తను తరలించి ఈ ఆటోలను తాసిల్దార్ కార్యాలయం వద్ద వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదుట ఎమ్మెల్యే గణేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సుబ్బ లక్ష్మి, వైస్ చైర్మన్లు తమనార అప్పలనాయుడు, కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు వి. జగదీశ్వరి, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకాశివ, మున్సిపల్ కౌన్సిలర్లు వైసీపీ పట్టణ యువజన అధ్యక్షుడు దనిమిరెడ్డి ప్రసాద్ నాయకులు శానిటరీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక

విశాలాంధ్ర - కె కోటపాడు: డాక్టర్ వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్లో 4, 5 తరగతిల్లో ప్రవేశానికి బాల బాలికలకు ఈనెల 19, 20 తేదీల్లో ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో కే.శచిదేవి తెలిపారు. 2023 - 24 విద్యా సంవత్సరానికి కడపలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతికి 40 సీట్లు ఐదవ తరగతికి 11 సీట్లు ఉన్నాయన్నారు. మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న మూడు నాలుగు తరగతిల్లో పూర్తిచేసిన బాల బాలికలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కే కోటపాడు జిల్లా పరిషత్ హైస్కూలలో ఈనెల 19వ తేదీన బాలురకు 20వ తేదీన బాలికలకు ఎంపిక పరీక్షలు నిర్వహిస్తారని, ఈ ఎంపిక ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడును అన్నారు. విద్యార్థులు ముందుగా వారి పుట్టిన తేదీ ధ్రువపత్రం స్టడీ సర్టిఫికేట్ తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు.

పశుబీమాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చీడికాడ: పాడి రైతులు వైయస్ఆర్ పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఖండివరం పశు వైద్యాధికారి సిహెచ్ గణేష్ అన్నారు. మండలంలోని అప్పలరాజుపురం సచివాలయంలో పాడిరైతులతో శుక్రవారం పశు విజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క పశువుకి 384 రూపాయలు చెల్లిస్తే మూడు సంవత్సరాలు పాటు భీమవర్తిస్తుదన్నారు. గొర్రెలు, మేకలు పందులు, ఎద్దులకు భీమా సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వేసవిలో పశువులు పట్ల రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశువర్ధక సహాయకులు ఎం.శ్రీనివాసరావు, యస్.గంగునాయుడు రైతులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వలసల పర్వం

విశాలాంధ్ర - చింతపల్లి: పాడేరు నియోజకవర్గ పరిధిలోని లంబసింగి, కిటుముల, అంజలి శనివారం, కొత్తపాలెం తదితర పంచాయతీల నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం ప్రారంభమైంది. తెదేపా మండల అధ్యక్షుడు కే పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో పాడేరు నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి సమక్షంలో చింతపల్లి మండలం కిటుముల పంచాయితీకి చెందిన బౌడ, పలడ, రాకోట గ్రామాలకు చెందిన సుమారు 100 మంది గ్రామస్తులు శుక్రవారం తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా వైఫల్యాలను ప్రత్యక్షంగా చూసిన వారంతా వైకాపా ప్రభుత్వ తీరుతో విసిగి వేసారి తెలుగుదేశం పార్టీవైపు ఆకర్షితులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

19న బీజేపీ బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: అరకు నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 19న బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని స్థానిక ఆ పార్టీ మండల అధ్యక్షుడు కే.రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సభకు బిజెపి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, నియోజకవర్గం పరిధిలోని అరకు, అనంతగిరి, దుంబ్రిగూడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగి పుట్టు మండలాల నుంచి అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



విశాలాంధ్ర - చింతపల్లి : విధులకు వెళుతుండగా వేసవి తాపంతో గుండెపోటుకు గురై ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన చింతపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. సి ఏ హెచ్ పాఠశాలలో సోషల్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న చౌడుపల్లి గ్రామానికి చెందిన కోరాబు సింహాద్రి ఉదయం విధులకు వెళుచుండగా పాత గ్రామీణ బ్యాంకు సమీపంలో గుండెపోటు కు గురయ్యారు. గుర్తించిన స్థానికులు ఆయనను వెంటనే స్థానిక సామాజిక ఆసుపత్రి లో చేర్పగా స్థానిక వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నర్సీపట్నం తరలిస్తుండగా మార్గమధ్యంలో తుది శ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఆయన మరణంతో చౌడు పల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి. అంత్యక్రియలు శనివారం ఆయన స్వగ్రామమైన చౌడుపల్లిలో నిర్వహించబడునని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు, సింహాద్రి మృతికి జిల్లా పిఆర్టియు అధ్యక్ష, కార్యదర్శులు యు వి గిరి శెట్టి అప్పలరాజు, మండల నాయకులు కొర్రు మచ్చులింగం, మధుబాబు, ఉత్తర కుమారి, కృష్ణకుమారి లు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

'జగనన్న ఆణిముత్యాల'కు సత్కారం

విశాలాంధ్ర - పరవాడ: చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులు జగనన్న ఆణిముత్యాలని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. వెన్నెలపాలెం కళ్యాణమండపంలో జగనన్న ఆణిముత్యాలు పథకానికి ఎంపికైన విద్యార్థులను శుక్రవారం సన్మానించారు. ఈ సంధర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు వెళ్లే పిల్లల తల్లుల ఆర్థిక కష్టాలను తీర్చేందుకు జగనన్న అమ్మ ఒడి పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు.. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పరిచేందుకు మన బడి నాడు-నేడు పథకం పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి జగనన్న ఆణిముత్యాలు పథకం విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు దోహదపడు తుందన్నారు. అనంతరం నియోజకవర్గంలో జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన పదో తరగతి విద్యార్థులకు ప్రథమ బహుతిగా రూ.15 వేలు, ద్వితీయ బహుమతిగా 10వేలు, తృతీయ బహుమతిగా రూ. 5వేలు, ఇంటర్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 15 వేలు చొప్పున నగదు బహుమతి అందేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, నాయకులు చుక్క రామునాయుడు, కూండ్రపు సీతారామయ్య, పెదిశెట్టి శేఖర్, వెన్నెల సన్యాసిరావు, చేవల మసేను, పైల అప్పలనాయుడు, బురద రాజు, బొద్దపు చిన్నారావు, ఎంపీడీవో వి.హేమసుందరరావు, ఆర్ఐవో ఆర్.సత్యనారాయణ, పరవాడ, పెందుర్తి ఎంఈవోలు సునీత, పైడపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - పెందుర్తి: ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ 8వ జోన్ 95 వ వార్డు పరిధిలోని సుజాతనగర్ లో పబ్లిక్ పార్క్ ఆధునీకరణ పనులకు పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, వార్డ్ కార్పొరేటర్ ముమ్మన దేముడుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ జనరల్ నిధుల నుండి రూ. 82.20 లక్షల వ్యయంతో పబ్లిక్ పార్కును అభివృద్ధి పరిచేందుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పిల్లలు యువకులు వృద్ధులు అందరికీ ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాక్, పిల్లల ఆడుకునేందుకు సామగ్రి, జిమ్, షటిల్ కోర్ట్, మరుగుదొడ్లు, వాచ్మెన్ గది లాంటి మౌలిక వసతులు పార్కులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాలుష్య నియంత్రణకు పార్కులు ఎంతో ఉపయోగపడతాయని ప్రతి వార్డులో ఇటువంటి పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ మల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూములను రీ సర్వే చేసి ఆన్‌లైన్ చేయండి

విశాలాంధ్ర - మాకవరపాలెం: భూములను రీ సర్వే చేపట్టి ఆన్‌లైన్ చేయాలని మండలంలోని రాచపల్లి రైతులు కోరుతున్నారు. ఈ గ్రామానికి చెందిన భూములను అన్‌రాక్ కంపెనీ నిర్మాణంలో భాగంగా సేకరించారు. మిగిలి ఉన్న సుమారు 500 ఎకరాల భూమి ఏపిఐఐసి రికార్డుల్లో నమోదైంది. దీంతో గత పదేళ్లుగా ఇక్కడ భూములు ఆన్‌లైన్ కాక ఆయా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ఇటీవల ప్రభుత్వం భూరీ సర్వే చేస్తున్న తరుణంలో రాచపల్లి గ్రామంలో సర్వే చేపట్టి ఏపిఐఐసి రికార్డుల నుంచి భూములను తొలగించి ఆన్‌లైన్ చేయాలని వారంతా కోరుతున్నారు.

ఈనెల 20న సామాజిక తనిఖీ వేదిక: ఎంపీడీఓ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల స్థాయి సామాజిక తనిఖీ వేదిక ఈనెల 20వ తేదీన మండల పరిషత్ ఆవరణలో జరగనున్నట్లు ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 ఏప్రిల్ 1వ తేదీ నుండి 2023 మార్చి 31వ తేదీ వరకు మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనులపై ఈనెల 6వ తేదీ నుండి గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలను మండల స్థాయి సామాజిక తనిఖీ వేదికలో సామాజిక తనిఖీ బృందాలు వెల్లడిస్తారని ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు.

పీహెచ్ఎల్‌లో టాప్ లేపిన తెలుగు టాలన్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తెలుగు టాలన్స్ టాప్ లేపింది. ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్ఎల్) పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. గురువారం జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ ఇండోర్ స్టేడియంలో ఢిల్లీ పాంజర్స్‌తో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ 26-23తో మూడు గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. ఢిల్లీ పాంజర్స్‌తో తొలి గ్రూప్ మ్యాచ్‌లో తృటిలో గెలుపుకు దూరమైన టాలన్స్.. తాజాగా పాంజర్స్‌పై ప్రతీకారం తీర్చుకుంది. గ్రూప్ దశలో తెలుగు టాలన్స్‌కు ఇది ఆరు మ్యాచుల్లో నాల్గో విజయం కావటం విశేషం. శనివారం జరిగే మరో మ్యాచ్‌లో రాజస్థాన్ పాట్రియాట్స్‌తో తెలుగు టాలన్స్ తలపడనుంది. ఢిల్లీ పాంజర్స్‌తో మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ కాస్త నెమ్మదిగా గోల్ వేట మొదలెట్టింది. 0-2తో తొలుత ఢిల్లీ పాంజర్స్ గోల్స్ ఖాతా తెరిచింది. టాలన్స్ స్టార్ ఆటగాళ్లు దేవిందర్ సింగ్ భుల్లార్, నసీబ్, రఘు మెరవటంతో 5-3తో ఆధిక్యంలోకి వచ్చింది. ప్రథమార్థంలో తెలుగు టాలన్స్ ముందంజలో నిలిచింది. 10-7, 13-10తో ఢిల్లీ పాంజర్స్‌పై ఆధిపత్యం చెలాయించింది. ద్వితీయార్థం ఆరంభంలోనే వరుస గోల్స్ నమోదు చేసిన ఢిల్లీ పాంజర్స్ 12-13తో పుంజుకునే ప్రయత్నం చేసింది. కానీ తెలుగు టాలన్స్ గోల్‌కీపర్ రాహుల్ కండ్లుచెదిరే ప్రదర్శనతో ఢిల్లీ పాంజర్స్ గోల్ అవకాశాలు ఆవిరయ్యాయి!. రాహుల్ ఏకంగా 20 గోల్ ప్రయత్నాలను నిలువరించటంలో సఫలమయ్యాడు. 22-19, 25-20తో ఆధిక్యం మెరుగుపర్చుకున్న తెలుగు టాల్సన్.. ఢిల్లీ పాంజర్స్‌కు ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. 26-23తో మూడు గోల్స్ వ్యత్యాసంతో మెరుపు విజయం నమోదు చేసింది. ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం సొంతం చేసుకుంది.

స్పందనకు 135 వినతులు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పి. ఓ ,వి.అభిషేక్, ట్రైనీ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఎపిఓ, వి. ఎస్. ప్రభాకర్ తో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 135 అర్జీలను స్వీకరించారు. ఎపిఆర్ జే సి కళాశాలలు, గురుకులాలలు, ఆశ్రమ పాఠశాలల సీట్లు కోసం, తాగునీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, విద్యుత్తు సదుపాయాలు, అటవీ హక్కు పత్రాల పంపిణీ కోసం అధికంగా వినతులు అందాయి. ఈ సందర్భంగా స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారుకు అందజేసి అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఎస్.డి.సి, వి.వి.ఎస్ శర్మ, పంచాయతీ రాజ్ ఇ .ఇ ,టి. కొండయ్య పడాల్, పి ఐ యు ఇ ఇ కె. లావణ్య కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, ఎల్ డి ఎం. రవితేజ, డి.ఎల్.పి ఓ, పి. ఎస్.కుమార్, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, పలువురు తాహశీల్దారులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు అండగా సీఎం జగన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అణగారిన వర్గాలను, పేదవారిని ఆదుకున్నది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని ఆయన చేసిన మేలును మరువద్దని రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని మరోసారి బలపరచాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. స్థానిక 83, 84 వార్డుల్లోని కోట్ని వీధి తదితర ప్రాంతాలలో కార్పొరేటర్లు జాజుల ప్రసన్న లక్ష్మీ రమేష్, వైఎస్ఆర్సిపి అనకాపల్లి పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ ప్రాంతంలోని సచివాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణను మంత్రి అమర్నాథ్ పరిశీలించారు. డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధికి సంబంధించి చేపట్టవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. వీధిలో నిర్మించిన ఆరోగ్య కేంద్రానికి నిర్మించిన ప్రహరీ గోడను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆ తర్వాత గడపగడపకు వెళ్లి లబ్ధిపత్రాలను అందజేసి పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా ?అని అడిగి తెలుసుకున్నారు.వృద్ధులు సైతం ఇళ్ల నుంచి బయటకు వచ్చి మంత్రి అమర్నాథ్ తో కరచాలనం చేసి, పథకాల మంజూరు పట్ల తమ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు చేయని విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేసిందని దీనివలన అన్ని వర్గాల ప్రజలు బాగుపడ్డారని చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు తాను కృషి చేస్తున్నానని ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

జగన్ పాలనలో పోలీసులంటే నేరగాళ్లకు భయం లేదు

టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: విశాఖ మహా నగరం ప్రశాంతతకు ఆహ్లాదానికి చిరునామాగా ఉండేదని, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గత నాలుగు ఏళ్లుగా నేరగాళ్ల పడక నీడలో చిక్కి అపహరణలు రౌడీషీటర్ల బృందాలు దందాలు భూకబ్జాలు సెటిల్మెంట్లకు అడ్డాగా మారిపోయిన తీరు తాజా ఘటన విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవీబీ సత్యనారాయణ కుటుంబ సభ్యులకు రక్షణ కరువైతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విశాఖపట్నంలో భూములు విలువ చాలా ఎక్కువగా ఉండటంతో వైకాపా అధికారం చేపట్టిన వెంటనే వేరే ప్రాంతానికి చెందినముఠాలు, అధికార పార్టీ పెద్ద తలకాయలు, విశాఖలో గెద్దల్ల వాలిపోయి విలువైన భూములు వివాదాస్పద స్థలాలపై కన్నేసి వాటిని తన అధీనంలోకి తెచ్చుకొని స్థానికంగా ఉండే వైసీపీ తాలూకా అండదండలతోనే ఇవన్నీ కూడా చాకచక్యంగా జరిగిపోతున్నాయని విశాఖ నగరం అంతా కూడా శాంతి భద్రతలకు ప్రజా జీవనానికి చాలా ఇబ్బంది పడుతున్నారని నాగ జగదీష్ తన ఆవేదన ను ప్రభుత్వానికి వ్యక్తపరిచారు. ఎంపీ ఎం వి.వి సత్యనారాయణ భార్య జ్యోతి కుమారుడు శరత్ తో పాటు ఆడిటర్ వైకాపా నేత గంధమనేని వెంకటేశ్వరరావు కిడ్నాప్ కావడం కలవరం నేపిందని, రెండు రోజులు పాటు శరత్ ఇంట్లోనే ఉన్నారని జీ.వి ని కొట్టి ఒత్తిడి చేసి విలువైన వస్తువులతో పాటు 1 కోటి 75 లక్షలు తీసుకున్నారంటే ఇక పోలీసులు చోద్యం చూస్తున్నారా? ఇక సాధారణ ప్రజలు తాలూకా మనుగడ ఏ రకంగా ఉంటుందో భయాందోళనలో ప్రజలు ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. పోలీసులు ఎంతసేపటికి అధికార వైకాపా నాయకుల సేవలో తరించడం తప్ప వారికి గిట్టని వారిపై కేసులు బనాయించడం ప్రతిపక్ష నాయకులు ప్రజాసంఘాలు నేతలు అడ్డుకోవడం నిర్బంధించడమే తమ అసలు విధులైన నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ నేరాల చేతనను విస్మరిస్తున్నారని గస్తీని మొక్కుబడిగా మార్చేశారని దీనివల్ల నేరగాళ్లు చెల రేగి పోతున్నారని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. నాలుగేళ్లగా నేరాలు తీవ్రత పెరుగుతుందని భూమాఫియా పెరిగిపోతుందని, ప్రతిపక్షాలపై ఆంక్షలు నిర్బంధాలు అమలు చేయడం అధికార పార్టీ కార్యకలాపాలకు రక్షణగా ఉండడం కోసం హెచ్చిస్తున్న సమయంలో కొంత సమయమైనా నేర నియంత్రణకు కేటాయిస్తే విశాఖలో ఇటువంటి దుస్థితి ఏర్పడదని నాగ జగదీష్ అన్నారు. విలేకరు సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్ పాల్గొన్నారు

ల్యాండ్ పూలింగ్ జీవో నెం.72ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో పేదల భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం రీ సర్వే 'డిప్యూటి తహశీల్దారుకి మెమోరాండం ఇవ్వడం అందజేశారు. ఆనందపురం మండలంలో ముకుం దపురం 72 ఎకరాలు, సొంటియం 239 ఎకరాలు, కుసులవాడ 66 ఎకరాల 64 సెంట్లు, బాకూరు పాలెం 20 ఎకరాల 65 సెంట్లు, జగన్నాథపురం మూడు ఎకరాలు మొత్తంగా సుమారు 400 ఎకరాల భూమిని జీవో ఎంఎస్ నెంబర్ 72 ల్యాండ్ పూలింగ్ పేరుతో ప్రభుత్వం పేదల భూములను గుంజుకొని అధికార పార్టీ నాయకుల బినామీలకు కట్ట పెట్టాలనుకోవడం అన్యాయమన్నారు. ఎక్కడైనా పేదలు సాగు చేస్తున్నటువంటి భూములకు రికార్డులలో సాగు హక్కు లిఖించి రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఆయా గ్రామాల్లో పేదలు, దళితులు చట్ట ప్రకారం ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూములు సాగు చేసుకుని జీవనం సాగించే హక్కు ఉందని, కానీ నేడు పాలిస్తున్నటువంటి ప్రభుత్వ విధానం సాగులో ఉన్న రైతులను నల్లగొట్టి వ్యవసాయానికి దూరంగా చేయడం అన్యాయం అనేక దశాబ్దాలుగా ఆయా గ్రామాల దళితులు భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారన్నారు. ఆ భూమి తప్ప వారికి వేరే జీవనాధారం లేదని అందుచేత ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో ఎంఎస్ నెంబర్ 72ను తక్షణం రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జోన్ సెక్రటరీ ఆర్ ఎస్ ఎన్ మూర్తి, జోన్ కమిటీ సభ్యులు కే.నాగరాణి, రవ్వ నర్సింగరావు, ప్రభుత్వాన్ని పాల్గొన్నారు.

చింతపల్లి సీహెచ్‌సీలో పోస్టుమార్టం చేయడానికి ఒకరిని నియమించాలి

విశాలాంధ్ర - జీకేవీధి : చింతపల్లి సిహెచ్సికి పర్మినెంట్‌గా పోస్టుమార్టం చేయడానికి, మృతదేహాలను సొంత ప్రాంతాలకు తీసుకు వెళ్ళటానికి అంబులెన్స్ నియమించాలని పాడేరులో స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసినట్లు జీకేవీధి మండలం గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీకేవీధి, చింత పల్లి మండలాలకు కేంద్రంగా ఉన్న సిహెచ్‌సిలో పర్మినెంట్‌గా పోస్టుమార్టం చేయడానికి ప్రభుత్వం ఒకరినినియమించాలని, అలాగే ఆయా ప్రాంతాలకు మృతదేహాలను తీసుకొని వెళ్లడానికి అంబులెన్స్‌ను నియమించాలని కోరడం జరిగిందన్నారు. జికెవీది.మండలం బాగా వెనుకబడిన ప్రాంతమని, రోడ్డు, రవాణా లేని గ్రామంలో జరగరాని ప్రమాదం జరిగితే పిఎం చేయడానికి చింతపల్లి సిహెచ్‌సికి సుమారు 50కిలోమీటర్ల దూరం తీసుకురావాల్సి వస్తుందన్నారు. గవర్నమెంట్ అంబులెన్స్ అందుబాటులో లేక ప్రైవేటు, వాహనాలను ఆశ్రయిస్తే, దూరంకి బట్టి 5వేల నుంచి 20వేల వరకు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఆసుపత్రిలో మృతదేహాలను పోస్టుమార్టం చేయడానికి, ప్రభుత్వం పర్మినెంట్‌గా ఒకరిని నియమించకపోవడంతో ప్రైవేటు వ్యక్తిని ఆశ్రయిస్తే 4వేల నుంచి 8వేల వరకు డిమాండ్ చేస్తున్నారన్నారు. దీనిపై తక్షణమే స్పందించి చింతపల్లి సిహెచ్‌సికి పర్మినెంట్‌గా పిఎం చేయడానికి ఒకరిని, మృతదేహాలను తీసుకోని రావడానికి, తిరిగి సొంత ప్రాంతాలకు తీసుకు వెళ్ళటానికి ప్రత్యేకంగా ఒక అంబులెన్స్ నియమించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎ.దారకొండ ఉప సర్పంచ్ ముర్ల చంటిబాబు, గాలికొండ సర్పంచ్ కాకురు బుజ్జిబాబు, ఎ.దారకొండ సూపర్ సర్పంచ్ ముర్ల రామారావులు పాల్గొన్నారు.

30 వరకు నట్టల నివారణ టీకాలు

విశాలాంధ్ర - హుకుంపేట: ఈనెల 15 నుండి 30వ తేదీ వరకు నిర్వహించు నట్టల వ్యాధి నివారణ కార్యక్రమాన్ని రైతులు నిర్వహించుకోవాలని హుకుంపేట (వీడి)పశువైద్యాధికారి కే చరణ్ కోరారు. హుకుంపేట పశు వైద్యశాల పరిధిలో గల 19 పంచాయతీలకు గాను శుక్రవారం రైతు భరోసా కేంద్ర పరిధిలో గల 11 గ్రామాలలో బొడ్డపుట్టు ,అడ్డుమం డ,ఉరాడ, అల్లంపుట్టు, దిగు దుపుట్టు. చింతకోట, గొచ్చరి, నక్కల పుట్టు, శోభకోట, ముల్యాపుట్టు, తదితర గ్రామాలలో నిర్వహించిన నట్టల నివారణ కార్యక్రమంలో 1472 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వెయ్యడం జరిగిందిన్నారు. తమ గ్రామాలకు వస్తున్న పశువైద్యం సిబ్బంది అందిస్తున్న నటల నివారణ మందులను తప్పక తీసుకొని మేకలు, గొర్రెలకు పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ ఎస్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ ఆధారిత కోర్సులు అందిస్తున్న సీఐఐ స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సీఐఐ స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్, సీఐఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లాజిస్టిక్స్ (సీఐఐ-ఐఎల్), అమిటీ యూనివర్సిటీల మధ్య ప్రత్యేక పరిశ్రమ-అకడమిక్ సహకారం అత్యాధునిక, భవిష్యత్ విద్యను అందిస్తోంది. లాజిస్టిక్స్, సప్లై చైన్ మేనేజ్మెంట్ రంగంలో.. ఇటీవల పశ్చిమ బెంగాల్ లోని కోల్ కతాలో మూడో క్యాంపస్ ను ప్రారంభించింది. లాజిస్టిక్స్ అండ్ సప్లయ్ చైన్ మేనేజ్ మెంట్ లో ఎంబీఏ కోర్సులో ఆంధ్రప్రదేశ్ కు చెందిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్ ఏటా అధిక సంఖ్యలో చేరుతున్నారు. ఈ కార్యక్రమం లాజిస్టిక్స్ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణులకు పెరుగుతున్న డిమాండ్ ను సమర్థవంతంగా తీరుస్తుంది మరియు ఈ ప్రాంతం యొక్క ఆర్థిక అభివృద్ధికి గణనీయంగా దోహదం చేస్తుంది. సిఐఐ స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్ యొక్క ఎంబిఏ ప్రోగ్రామ్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్ అనేది భారతదేశం యొక్క మొట్టమొదటి పరిశ్రమ-ఆధారిత, యాజమాన్యం మరియు గ్రహించిన ఎంబిఏ కోర్సు, ఇక్కడ విద్య మరియు శిక్షణలో గణనీయమైన భాగం పరిశ్రమ నిపుణులను కలిగి ఉంటుంది, ఇంటరాక్టివ్ సెషన్లకు నాయకత్వం వహిస్తుంది మరియు పరిశ్రమలో ఇంటర్న్షిప్లను సులభతరం చేస్తుంది. సిఐఐ స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్ ప్రారంభమైనప్పటి నుండి, దాని అన్ని క్యాంపస్లలో ప్రతి గ్రాడ్యుయేట్ బ్యాచ్ కి 100 శాతం ప్లేస్మెంట్ రేటును స్థిరంగా సాధించింది.

ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురు మృతి, 20 మందికి గాయాలు

విశాలాంధ్ర - కొయ్యూరు: మండలంలోని అత్యంత మారుమూల మఠం భీమవరం ఘాట్రోడ్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గిరిజనులు దుర్మరణం పాలయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం అత్యంత మారుమూల మఠం భీమవరం పంచాయతీ పోతవరం వారపు సంత నుండి ప్రయాణికులతో వస్తున్న బొలెరో పికప్ వాహనం పోతవరం - మఠం భీమవరం గ్రామాల మధ్యన ఘాట్ రోడ్ లో అదుపుతప్పి బోల్తా పడింది. మఠం భీమవరం పరిసర గ్రామాల నుండి గిరిజనులను గురువారం ఉదయం పోతవరం వారపు సంతకు తీసుకెళ్లిన బొలెరో పికప్ వాహనం తిరిగి సాయంత్రం వస్తుండగా ఘాట్రోడ్లో వాహనం బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో దబ్బకోట గ్రామానికి చెందిన గొల్లూరి లూయిసన్ (45), చీడికోట కు చెందిన కాకూరు ముత్యాలమ్మ (50), చిలకవీధిలంకకు చెందిన కుంతూరు ముత్యాలమ్మ (40) అక్కడికక్కడే మృతి చెందారు. మరో 20 మంది వరకు ప్రయాణికులకు గాయాలయ్యాయి. మారుమూల ప్రాంతం కావటం, కమ్యూనికేషన్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రమాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాద విషయం తెలుసుకున్న స్థానికులు క్షతగాత్రులను గుత్తేడు పిహెచ్సి కి తరలించి ప్రాథమిక వైద్య సేవలు అందింపచేశారు. అనంతరం గాయపడ్డ వారందరినీ రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉన్న ఐదుగురు వ్యక్తులను మెరుగైన వైద్య సేవలకై రాజమండ్రి తరలించారు. విషయం తెలుసుకున్న మంప కొయ్యూరు ఎస్సైలు లోకేష్ కుమార్ రాజారావు లు ఘటనా స్థలికి వెళ్లి ప్రమాద తీరు పరిశీలించారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ప్రమాద ఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై మంప పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

క్షతగాత్రులను పరామర్శించిన ఎంపీపీ రమేష్, సీఐ స్వామినాయుడు

ప్రమాద విషయం తెలుసుకున్న ఎంపీపీ బడుగు రమేష్ కొయ్యూరు సిఐ స్వామి నాయుడు కొయ్యూరు మంప ఎస్సైలు రాజారావు లోకేష్ కుమార్ ఘటనస్థలికి తరలి వెళ్లారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న క్షతగాత్రులను ఎంపీపీ బడుగు రమేష్ మఠం.భీమవరం యు.చీడిపాలెం పంచాయితీల సర్పంచులు పలువురు నేతలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

జగనన్న ఆణిముత్యాలకు సత్కారం

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల 10 వ తరగతి పాస్ అయినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మంచి మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకి ఏపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ ఇచ్చి అభినందనలు తెలిపారు. అలాగే మోతుగూడెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థిని విద్యార్థులు తిరుమల ఐశ్వర్య కి 3000 రూ నగదు అందజేశారు. నీలా అనే విద్యార్థినికి 2000/- నగదు, కోర ప్రసాద్ అనే విద్యార్థి కి 1000/- నగదు బాహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు,. టీచర్ కవిత, శ్యాంసన్, సర్పచ్ అకేటి సీత, ఎస్ఎంసి వైస్ చైర్ పర్సన్ లక్ష్మి, స్కూల్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

20న మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కొయ్యూరు: కొయ్యూరు మండలం కొండగోకిరి గ్రామంలో ఈ నెల 20న నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్ చైర్మన్ రమేష్ కోరారు. తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్ మరియు నర్సీపట్నం అమ్మ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉజ్వల మల్టీ రీఛార్జ్ వారి సహకారంతో ఈనెల 20న కొండగోకిరి లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ లోకుల రమేష్ అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి వి రాజు ట్రస్ట్ కార్యదర్శి మురళీకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు డాక్టర్ జీవి రాజు మాట్లాడుతూ అన్ని దానాల్లోనూ రక్తదానం చాలా గొప్పదన్నారు. 20 న నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల మల్టీ రీఛార్జ్ అధినేత గౌరీ నాయుడు ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బంస పెంటయ్య సంస్మరణ సభ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఇటీవల మరణించిన మాజీ సైనికులు 75వ వార్డు నెల్లిముక్కు గ్రామానికి చెందిన బస పెంటయ్య గారి పెద్దకర్మ కార్యక్రమం నెల్లిముక్కు లోని ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మీబాయి వెంకట రమణా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ భగవంతుడు ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారి అభిలాష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబసభ్యులు స్థానిక పెద్దలు ముద్దుర్తి శ్రీరామ మూర్తి, నీలాపు సోమరెడ్డి, గోందేసీ పెంటయ్య రెడ్డి, బస అప్పల స్వామి, బస అప్పల రెడ్డి, పులి సురేశ్ రెడ్డి, దోమ్మేటి పెరుమాళ్, నీలాపు అప్పన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండానే మామిడి తరలింపు..

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం తామరం 78 సర్వే నంబర్లో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ 37 ఎకరాలలో మామిడి కాయల తోటకు ప్రభుత్వం వేలం నిర్వహించకుండా ఫారెస్ట్ అధికారులే మామిడి కాయలు తరలిస్తున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల జీడిపిక్కలు ఇలానే తరలించారని, ఇప్పుడు మామిడికాయలు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై సెక్షన్ ఆఫీసర్ జ్యోతి శుక్రవారం మాట్లాడుతూ ఉన్నత అధికారులు ఆదేశాలతోనే మామిడికాయలు తరలిస్తున్నట్లు తెలిపారు.

బీసీల భరోసా బాట

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో గల గాజువాక నియోజకవర్గం 87వ వార్డు వడ్లపూడి గ్రామ పరిధిలో గల సగర కాలనీలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు అలాగే బీసీ విభాగ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు సగర రాష్ట్ర కన్వీనర్ అయిన జంపన శ్రీనివాస్ సూచనలను అనుసరించి విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సహకారంతో బీసీల భరోసా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్), బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, పార్లమెంటరీ పరిశీలకులు బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస రావు, విశాఖ అర్బన్ బీసీ విభాగం అధ్యక్షులు విజయ్ కుమార్, 86వ వార్డు ఇన్చార్జ్ నల్లూరి సూర్యనారాయణ, విశాఖ జిల్లా బీసీ సాధికారిక కన్వీనర్ వి శ్రీనివాస్, 87వ వార్డ్ నాయకులు రాజన్ రాజు, రమణ మూర్తి, అప్పలనాయుడు, రుక్మిణి, శ్రీనివాస్, మహిళలు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్రకుమార్‌డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గల కోడి గంటి గోవిందరావు భవనంలో ఏఐ ఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమా వేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి .ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారు అదేవిధంగా ప్రభుత్వ నిబంధన ప్రకారం పాఠ్య పుస్తకాలు పాఠశాలలో అమ్మకూడదు కానీ ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాల పేరుతో అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నారు దీనిపైన తక్షణమే సంబంధిత జిల్లా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతూ పాఠ్యపుస్తకాల పేరుతో ఫీజుల దోపిడీ చేస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ప్రత్యక్ష పోరాటాలకు సన్నద్ధమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సతీష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు గణేష్, రాజ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన భాగస్వామ్య కార్యక్రమం

విశాలాంధ్ర - చింతపల్లి: ఆటపాటలు, కథా కాలక్షేపం ద్వారా చిన్నారుల మనసును హత్తుకునేలా అంగన్ వాడీ కేంద్రాల ద్వారా విద్యను, పౌష్టిక ఆహారాన్ని అందించడం జన భాగస్వామ్యంలో భాగమని ఐసిడిఎస్ సిడి పిఓ రమణి అన్నారు.మండల కేంద్రంలోని అంతర్ల గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన భాగస్వామ్యం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలతో కలిసి ఆమె ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల జీవితంలో మొదటి 'ఆరేళ్లు అత్యంత విలువైనదన్నారు. మూడేళ్ల వరకు తల్లి ఒడికి, ఇంటికి పరిమితమైన చిన్నారులు తర్వాత బయట ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రయత్నాన్ని మొదలు పెడతారన్నారు.ఈ వయస్సులో చూసిన మరియు విన్న అంశాల ఆధారంగా సద్బుద్ధిని, తెలివితేటలను వికసింప చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, అధిక సంఖ్యలో అంగన్వాడి చిన్నారులు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువు విత్తనాలతో అధిక భూసారం

విశాలాంధ్ర - మాకవరపాలెం: పచ్చిరొట్ట ఎరువు విత్తనాలతో భూసారం పెరుగుతుందని మాకవరపాలెం ఏఓ చిరంజీవి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాయితీపై అందించేందుకు అన్ని గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట ఎరువుగా వాడే జనుము, జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ విత్తనాలు చల్లుకుని మొక్కలు రాగానే దున్నాలన్నారు. దీనిద్వారా భూసారం పెరగడమే గాక అధిక దిగుబడులు సాధించొచ్చన్నారు.

వ్యాన్ బోల్తా ఘటనలో మృతులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

విశాలాంధ్ర - మారేడుమిల్లి: వై రామవరం మండలం గురువారం పోతవరం వారపు సంత కోసం వచ్చి తిరుగు ప్రయాణంలో మఠం భీమవరం ఘాటీలో వ్యాన్ బోల్తా పడడంతో ముగ్గురు గిరిజన వ్యక్తులు మరణించడం తెలిసిన విషయమే. మృతి చెందిన వారి కుటుంబాలను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పల్లాల రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్సిడెంట్ లో మరణించిన గిరిజనులను కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఒక్కో గిరిజన కుటుంబానికి 20 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేసి గిరిజన సహాయనిధిగా ప్రోత్సాహం అందించి, గాయపడిన వారిని మెరుగైన వైద్యం అందించాలని ,హాస్పటల్లో ఉన్న ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున వైద్య ఖర్చులు నిమిత్తం పరిహారం కల్పించాలని, అరకు ఎంపీ గొడేటి మాధవి, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి త్వరగా చొరవ తీసుకొని ప్రమాద బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తక్షణ సహాయం కింద సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

జాన్ బాబు కుటుంబానికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర - చింతపల్లి: అనారోగ్యంతో బాధపడుతూ విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 11న మృతి చెందిన తాడే జాన్ బాబు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలనే లక్ష్యంతో అల్లూరి యువ గిరిజన సంఘ అధ్యక్షుడు టి మల్లేష్ ఆధ్వర్యంలో పెద బరడ సర్పంచ్ సమిడి గోపాల్ చేతుల మీదుగా జాన్ బాబు కుటుంబానికి శుక్ర వారం రూ.10 వేల నగదు, నిత్యవసర సరుకులు అందచేశారు. ఈ సందర్భంగా మల్లేష్, గోపాల్ లు మాట్లాడుతూ జాన్ బాబు అనారోగ్యంతో మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనో నిబ్బరాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యువ గిరిజన సంఘ సభ్యులు బడిమెల రామయ్య, బడిమెల సింహాచలం, లోవరాజు, ఈశ్వర్, వార్డు సభ్యుడు పాంగి సోమరాజు, గ్రామస్తులు పాంగి లోవరాజు, పాంగి నరసింహమూర్తి, మాదల చిన్నబి, మాదల రమేష్ నాయుడు, మాదల నాయుడు పాల్గొన్నారు.